# మనిషికీ మనిషి!!

★

రచన :

శ్రీ ఎ. యం. అయోధ్యా రెడ్డి.



శూన్యం లోకి దిగాలుగా చూస్తూ చూరు కింద నులక మంచంమీద కూర్చున్నాడు రాజయ్య. అతనికేమీ పాలు పోవటం లేదు.

గుడిసెలోంచి రావుఁడి మూలుగు చిన్నగా హీన దశలో బయటకు విన్పిస్తోంది.

రాజయ్య ఒక్కగా నొక్క కొడుకు రావుఁడు. జ్వరంతో వున్న కొడుకు మూలుగు వింటుంటే రాజయ్యలో ఆందోళన అంతకంతకూ ఎక్కువై పోతోంది.

గుడిసెలోంచి బయట కొచ్చిన అచ్చికి పరిసరాలు సైతం మర్చిపోయి రాయిలా కూర్చున్న రాజయ్య కనిపించాడు. దిగులుగావున్న అతని ముఖంకేసి చూస్తూ– "మావాఁ!" అని విచారంగా పిల్చింది.

రాజయ్యకా పిలుపు చెవుల్నైగాని మనసును చేరలేదు అందుకని వినబడనట్టుగా వుండి పోయాడు.

"మావాఁ!"–అతని కాళ్ళ దగ్గిర చతికిలబడుతూ దీనంగా మరోసారి పిల్చింది అచ్చి.

"ఏటే...!"–యాంత్రికంగా పెదాలు కదిలించాడు రాజయ్య.

"రావుఁడింకా నూట్టం నేదు. కళ్ళట్టగే మూతలు పడి పోనాయి. నాకేటో భయంగా వుంది మావాఁ!"– లేక లేక కల్గిన కొడుకును గురించి తన ఆందోళన వెలిబుచ్చింది అచ్చి.

ఇంక పిల్లలు పుట్టరని ఆశ చంపేసుకున్నాక పుట్టేడు రావుఁడు. అంచేత అచ్చికీ, రాజయ్యకీ రావుఁడంటే పంచ ప్రాణాలు. గడిచిన మూడేళ్ళలోనూ చెప్పుకో దగిన జబ్బేమీ చెయ్యలేదు రావుఁడికి, రెండురోజుల క్రితం రాత్రి ఆడుకొంటూ పడుకున్న రావుఁడు తెల్లారే సరికి చలనం లేకుండా పడున్నాడు.

వొళ్ళంతా సలసలా కాగి పోతోంది.

అలా మూసిన కన్ను తెరవని రావుణ్ణి చూసి బావురు మంది అచ్చి.

అప్పటికేదో ధైర్యంగా వుండమని చెప్పి కూలికి వెళ్ళిపోయిన రాజయ్య మధ్యాహ్నం తిండి కొచ్చేసరికి రావుఁడి స్థితి మరీ దిగజారింది. అచ్చి ఏడ్చి ఏడ్చి పిచ్చి దానిలా తయారైంది.

"మావాఁ..." అంది వొణుకుతున్న కంఠంతో అచ్చి. ఏమిటన్నట్లు భార్య వైపు జాలిగా చూశాడు రాజయ్య.


"పట్నంలో సాయిబు కాడకెళ్ళి తాయిత్తు తెచ్చి రావుఁడికట్టాలంట. అట్టవుతేనే పిల్లడు లేసి తిరుగుతడంట..."

"ఎవురుసెప్పారే నీకీ ఇసయం...?"–కొంచెం విస్మయ పడుతూ అడిగాడు రాజయ్య.

"రావుఁఅమ్మ సెప్పింది. వాళ్ళ ఎంకడి కోపారి ఇట్టనే అయినాదంట. సాయిబుకాడి తాయిత్తు కడ్తేనే పోనాదట..."

"డబ్బెంతవుద్దట...?"–అడిగేడు రాజయ్య అచ్చి మొహంలో కల్పిస్తున్న నమ్మకాన్ని చూసి.

# ‘ఎస్’ బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్సు ఎ. హబీబుర్ రహమాన్ అండ్ సన్సు, గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు ‘ఎస్’ బీడీలు ఎగుమతి ఔతున్నాయి. అంతేకాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్, బెల్జియం, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనే ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాల లోకూడా వీటిని ప్రవేశ పెట్టారు. ‘ఎస్’ బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలుకూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని ‘ఎస్’ బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.


"ఐదురూపాయలైతయట...!" అంది అచ్చి.

పెద్దగా నిట్టూర్చాడు రాజయ్య. ఆ నిట్టూర్పు వెనక భావాలు తెల్సు అచ్చికి—"ఐదురూపాయలు...! ఉన్న పాటిగా యాడి నుంచొత్తాయి. రోజు రెక్కలు ముక్కలు సేసుకొంటే వొచ్చినయి నూకలకే సాలటం నేదు సగం కడుపుకు తిని ముడుసుక పడుకొనెటోళ్ళకు అయిదు రూపాయెలాడ్నుంచొత్తాయి...??'

రాజయ్య దీర్ఘాలోచనలో మునిగి పోయాడు. అచ్చి మౌనంగా వుండిపోయింది. గుడిసెలోంచి రావుఁడి మూలుగు హృదయ విదారకంగా విన్పిస్తోంది.

అది విన్నప్పుడల్లా రాజయ్య గుండె జల్లు మంటోంది. అతనిక వినలేక పోయాడు. ఎంత కష్టమైనా సరె...! అయిదు రూపాయలు సంపాయించి... ఆ తాయిత్తు తీసుక వచ్చి కొడుకును బ్రతిగించుకోవాలని గట్టిగా నిర్ణయించేసు కొన్నాడు.

"పట్నం దాక పోయొస్తనే అచ్చీ...!"—అన్నాడు లేచి నిలబడుతూ. అచ్చి ఆశ్చర్యపోయింది—"పైసలు లేంది పట్నమెందుకు మావాఁ?" అంది.

రాజయ్య పట్టుదలగా—"ఎట్లాగైనా సరె! అయిదు రూపాయెలూ సంపాయించి సీకటేలకు తాయిత్తు తెద్దాం నువ్వేం బుగులు పడమాక. గుడిసెలోనే తొంగోని రావుఁడి కాడుండే అచ్చీ...!!"

అన్చెప్పి గబగబా నడిచి పోయేడు రాజయ్య.

మండు టెండలో చెమటలు గ్రక్కుతూ పట్నం వెళ్ళే మట్టిరోడ్డు మీద నడుస్తున్నాడు రాజయ్య. అప్పటికే దాదాపు మైలు పైమేర వొచ్చేసాడతను.

పట్నం చేరుకోవాలంటే యింకా మూడు మైళ్ళ పై చిలుకు వెళ్ళాలి.

ఆ మూడు మైళ్ళూ మరో గంటలోగా చేరుకోవాలనే పట్టుదలతో కొరడా ఝళిపింపులా వీచే వడగాలిని సైతం లెక్క చెయ్యకుంటా అంగలు వేస్తున్నాడు రాజయ్య.

చెమటలు ధారాపాతంగా కారిపోతున్నాయి రాజయ్యకి. అందుకు తోడు క్రింద భూమి చురుక్కుమంటోంది. ఇవేవీ రాజయ్యకు గుర్తు రావటం లేదు. అతని మనసులో కేవలం జ్వరంతో మూల్గుతున్న రావుఁడే మెదుల్తున్నాడు.

రోడ్డుకు ఎడం వైపున దీక్షగా ముందుకి అడుగు లేస్తున్నాడు రాజయ్య. అతని మీద అప్పుడప్పుడూ రోడ్డంట పరిగెత్తె వాహనాలు దుమ్మును గుప్పించి మరీ వెళుతున్నాయ్.

మరో మైలు దూరం వొచ్చేడు రాజ్యయ. ఎదుటి వైపు నుంచి శరవేగంతో దూసుకొచ్చిన ఒక జీపు రాజయ్యను ధూళిలో ముంచి మాయమైంది.

అలా పరిగెత్తిన జీపును తిట్టుకొంటూ గాలిలో లేచిన ధూళి లోంచి తప్పుకొని, వడివడిగా అడుగు లేయబోయిన రాజయ్య...టక్కున ఆగి పోయాడు.

అతని చూపు ముందు ఓ పదడుగుల దూరంలో నిలిచి పోయింది. అక్కడ అందమైన నల్లని బ్రీఫ్ కేస్ ఒకటి పడివుంది.

రాజయ్య ఆశ్చర్యంగా చూసి, దానివైపు అడుగేయబోయిన వాడల్లా ఆగిపోయి...చుట్టూరా ఓమారు కలియజూశాడు.

చుట్టు కనుచూపు మేరా నిర్మానుష్యంగా వుంది.

రాజయ్య ఆలోచనలో పడిపోయాడు_'ఏటబ్బా...! ఈ పెట్టె ఇక్కడున్నాది? పాపం...ఎవురిదో పడిపోనాది కావాల్న...! ఇంతలావు పెట్టె పడిపోతంటే ఏటి సేత్తున్నాడు పిచ్చి సన్నాసి...?

ఆలోచిస్తున్న రాజయ్యకో విషయం తట్టింది_'ఆఁ! అవును. అంతే అయుంటుంది. ఇందాక దూసుకు పోనాదే...ఆ జీపుకారు లోంచి పడిపోనాది గావాల్న ఈ పెట్టె. అయితే మరిప్పుడేటి సేయాల...?? జీపుకారు కానాదూరం ఎల్లి పోనాదే...?'

జీపువెళ్ళిన దిశగా రెండు నిముషాల పాటు దీర్ఘంగా చూసిన రాజయ్య...క్రింద పడివున్న బ్రీఫ్ కేస్ చేతిలోకి తీసికొన్నాడు.

బ్రీఫ్ కేస్ కి తాళం వేసుంది. రాజయ్య దాని మూత తెరిచే ఉద్దేశం లేనట్లుగా, చేత్తోపట్టుకొని పట్నం కేసి తిరిగి నడక సాగించాడు.

రాజయ్యకు బ్రీఫ్ కేస్ మూత తెర్చి అందులో ఏముందో చూడాలనే ఖచ్చితమైన పట్టుదలేమీ లేదు. అతని ధ్యాసల్లా ఒక్కటే...!

తొందరగా పట్నం చేరాలి. ఎలాగోలా కష్టపడి అయిదు రూపాయలూ సంపాదించాలి. సాయిబు వద్ద నుంచి తాయిత్తు తెచ్చి రావుఁడికట్టాలి.


కుడిచేత్తో బ్రీఫ్ కేస్ పట్టుకొని ముందుకి నడుస్తూనే వున్నాడు రాజయ్య. అలా పదినిమిషాలు గడిచాయో లేదో...వెనక నుంచి ఏదో వాహనం వస్తున్నట్లుగా చప్పుడైంది. రాజయ్య వెనక్కి తిరిగి పరిశీలనగా చూశాడు.

ఆ వొచ్చేది జీపు అని గుర్తించాడు రాజయం. అది ఇందాక వెళ్ళిన జీపు అయితే...చేతిలోని బ్రీఫుకేస్ ఇచ్చేద్దా మనుకొన్నాడతను.

మరో నిముషంలో జీపువచ్చి రాజయ్య పక్కనే ఆగింది. అందులోంచి భారీ దుస్తులు ధరించిన కళ్ళద్దాల పెద్దమనిషి ఒకాయన దిగాడు.

అతను దిగుతూనే రాజయ్యను చూసి_"ఏమయ్యా! ఇందాక ఈ రోడ్డు మీద..." అంటూ ఏదో అనబోతూ వుండగానే, రాజయ్య తన చేతిలోని బ్రీఫుకేస్ ఆ పెద్ద మనిషికి అందిస్తూ__

"ఈ పెట్టె మీదేనేటి బాబుగారూ! జీపులోంచి



పడిపోనాది గావాల్ను. ఇంద తీసికోండి..." అన్నాడు వినయంగా.

బ్రీఫుకేస్ కళ్ళబడగానే జీపులోంచి దిగిన పెద్దమనిషి మొహం సంతోషంతో వెలిగింది. ఆతను మెచ్చికోలుగా రాజయ్యకేసి చూస్తూ_"నీ పేరేమిటోయ్?" అని ప్రశ్నించాడు.

"రాజయ్య మామా!"_ఆ పెద్దమనిషి తన లాల్చి జేబులోంచి అయిదు రూపాయల నోటు ఒకటి తీసి రాజయ్యకి అందిస్తూ_"నువ్వు చేసిన మేలు మర్చిపోలేనిదోయ్! ఈ పెట్టి మళ్ళీ నాకు దొరుకుతుందనుకోలేదు. ఈ అయిదు రూపాయలూ తీసుకో. పట్నం వెళ్తున్నట్టున్నావ్...ఖర్చుల కుంటుంది_" అన్నాడు.

రాజయ్య సంతోషంగా ఆ నోటందుకొని ఆయనకి దండంపెట్టాడు. ఇంత తొందరగా ... ఉన్నపాటున అయిదు రూపాయలు దొరుకుతాయని కలలోకూడా భావించలేదు రాజయ్య. ఆ పెద్దమనిషి జీపు వెనక్కి తిప్పుకొని వెళుతుండగా మరోసారి చేతులెత్తి మొక్కి ఉత్సాహంగా పట్నం కేసి నడక సాగించాడు.

తాయత్తుకు కావాల్సిన అయిదురూపాయలు తన దగ్గిర లేకుండానే ఏమైతే అవుతుందని బయలుదేరిన రాజయ్యకి దేవుడు జీపులో వొచ్చి ఆ అయిదు రూపాలూ అందజేసేడనిపించింది.

కాని అసలు విషయం మాత్రం వేరు__

జీపులోని పెద్దమనిషి ఆ అయిదురూపాయలూ ఊరికే ఇవ్వలేదనీ, ఆ బ్రీఫుకేస్‌లో దాదాపు పాతికవేల రూపాలున్నాయనీ..., అంత డబ్బు తిరిగి దొరికినందుకు అతను తనకిచ్చిన ప్రతిఫలం చాలా తక్కువనీ రాజయ్యకి తెలియదు.

డబ్బున్న మనుషుల హృదయాలను గురించి రాజయ్యకి తెలిసింది చాలా తక్కువ అదే తెలిసుంటే__


ఆ పెద్దమనిషి తన నిజాయితీకి ఏ మాత్రం మానవత్వం చూపించాడో అర్థమయ్యేది.

ప్రస్తుతం__

రాజయ్యకి ఒక్కటే సంతోషం. తాయత్తుకి కావాల్సిన అయిదురూపాయి దొరికాయని.

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులుకాదు. ——సంపాదకుడు.

★




బనియన్ల తయారీలలో
మా దొక ప్రత్యేకత
అందుకే...
"టిప్ టాప్ బనియన్లు"
నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.
" టిప్ టాప్ "
బనియన్లు కొని ధరించి ఆనందించండి.
: తయారించువారు :
Tip Top Hosiery Mfrs.,
35-28, Dharapuram Road,
TIRUPUR-638 604.